క్లుప్తంగా

మడేలయ్య గుడి కమిటీ ఎన్నిక

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలి గ్రామంలో ఆదివారం దత్తాత్రేయ రజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య నూతన గుడి నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఐలోని తిరుపతి, ఉపాధ్యక్షుడిగా ఐలోని అభిషేక్, కోశాధికారిగా రాయరాకుల అశోక్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి రాజేశ్, సహాయ కార్యదర్శిగా శివవర్మను ఎన్నుకున్నట్లు కుల పెద్దలు తెలిపారు.

నిరుపేద పిల్లలకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



కాజీపేట రూరల్: సమాజంలో నిరుపేద పిల్లల పట్ల సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఓరుగల్లు మేత్రాసనం పీఠాధిపతి, ఖమ్మం పాలనాధికారి బిషప్ ఉడుముల బాల ప్రశంసించారు. ఈమేరకు కాజీపేట ఫాతిమానగర్‌లోని సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో గ్యాగ్ సంస్థ సహకారంతో క్షయ, కుష్ఠు వ్యాధిగ్రస్తులకు రూ.17.25 లక్షల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామిరెడ్డి, ప్రభాకర్, కోశాధికారి చిన్నప్ప, జాయింట్ సెక్రెటరీ కనకస్వామి, సీఈఓ సరిత, సొసైటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, సుగుణ జ్యోతి, సత్యప్రకాష్, సదానందం, విజయ్, రవి, రాజేందర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు గవర్నర్ అభినందన



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత పాఠశాల విద్యార్థినులను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అభినందించారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసైని పాఠశాల 'హరితమిత్ర' బృందం సభ్యులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా హరితమిత్ర బృందం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాలను గవర్నర్‌కు వారు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణం

గీసుకొండ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి సహిత వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా భగవద్గీత పారాయణం చేశారు. ఆదివారం చిన్మయి మిషన్ హనుమకొండ బ్రాంచ్ ఇన్‌చార్జ్ లతిక మాతాజీ, పీఎస్ టీచర్ పి.ఉషారాణి, ఎ.నమ్రత, ఎల్ఐసీ ఉద్యోగి వి.చంద్రశేఖర్, పింగిళి కళాశాల సంస్కృత అధ్యాపకులు ఎస్. శ్రీవిద్య, వి.హరిప్రియలు పాల్గొని భగవద్గీత పారాయణం చేశారు. అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు వృక్ష సంపదను సృష్టించాలి



హన్మకొండ: మానవాళి మనుగడకు వృక్ష సంపదను సృష్టించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో చీఫ్ విప్ వినయ్ భాస్కర్, రేవతి దంపతులు ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌వీ, టీజీఏ నాయకులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాల కుమ్మరి పరశురాములు, నయీం, మోటె చిరంజీవి, బైరపాక ప్రశాంత్, గండికోట రాకేష్ యాదవ్, పటోజు శ్రీకాంత్, పస్తం అనిల్, ప్రభుదాసు, ఎజాస్, హుస్సేన్, మహేష్, అనిల్, పవన్, కూచన సునీల్, సాయిరాం పాల్గొన్నారు.

ఏవీవీలో ఉచిత వైద్య శిబిరం

రామన్నపేట: వరంగల్ ఏవీవీ విద్యాసంస్థలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకర ఆస్పత్రి హైదరాబాద్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎముకలు, మోకాళ్ల నొప్పులకు సంబంధించి డాక్టర్ అభిషేక్, డాక్టర్ రాము, ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు.

ఓటరు లిస్టులో తప్పులు లేకుండా చూడాలి

● పరకాల ఆర్డీఓ శ్రీనివాస్



కమలాపూర్: బీఎల్ఓలకు సూచనలిస్తున్న ఆర్డీఓ రాజా

దామెర: ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని పరకాల ఆర్డీఓ శ్రీనివాస్ సూచించారు. మండలకేంద్రంతో పాటు ఊరుగొండ, పసరగొండ, సింగరాజుపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించారు. బీఎల్ఓలు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.

అర్హత ఉన్న వారిని నమోదు చేయాలి

కమలాపూర్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఆర్డీఓ ఎస్.రాజా బీఎల్ఓలను ఆదేశించారు. ప్రత్యేక ఓటరు కార్యక్రమం సందర్భంగా కమలాపూర్ మండలంలో ఆదివారం ఆయన పర్యటించి కమలాపూర్, ఉప్పల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి బీఎఓలు పలు సూచనలు చేశారు. ఓటరు లిస్టు పేర్లు తప్పుగా నమోదైన వాటిని ఫారం-8 ద్వారా సరి చేసుకోవాలని, చనిపోయిన వారి వివరాలు సేకరించి ఫారం-7 ద్వారా ఓటరు జాబితా నుంచి వారి పేర్లు తొలగించాలని సూచించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఫారం-6, 7, 8లను పరిశీలించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ మాధవి, గిర్దావర్ అశోక్‌రెడ్డి, బీఎల్ఓలు పాల్గొన్నారు.



పరకాల : ఊరుగొండలో ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్



నడికూడ: పోలింగ్‌స్టేషన్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగరాజు

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన తహసీల్దార్

మండలంలోని నర్సక్కపల్లి, రాయపర్తి, కంఠాత్మకూర్ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను ఆదివారం తహసీల్దార్ గుండాల నాగరాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లలో సుమారు 600 పైగా నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్లు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఎల్ఓలు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమౌళి

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణపై మాదిగలకు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెలలో జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చి 9ఏళ్లు గడుస్తున్నా వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టకుండా మాదిగలను మోసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గద్దల సుకుమార్, ప్రధాన కార్యదర్శులుగా అంకిళ్ల రాజు, బొడ్డు శాంతిసాగర్, కార్యదర్శిగా గోవింద్ రవికుమార్ ఎన్నికయ్యారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ మాదిగ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు' అందరికి సమానంగా ఇవ్వాలి



మాట్లాడుతున్న మన్నె బాబురావు

ఐనవోలు: ఎస్సీ వర్గీకరణ పేరిట కొన్ని ఉపకులాలకే కాకుండా అందరికి సమానంగా దళితబంధును అందించాలని జాతీయ మాలమహానాడు ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీమల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో జాతీయ మాలమహానాడు మండల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జపాన్ని బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలు మానుకోవాలని హెచ్చరించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఏ పార్టీ కూడా కించపరిస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు పునమల అనిత, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగార రవిప్రసాద్, జిల్లా భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు మూలవీర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం



సీపీఎం నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని ప్రజలకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పలయ్య పిలుపునిచ్చారు. హనుకొండ రాంనగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా ఈనెల 7వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. దేశంలో నిత్యావసర సరుకులు అమాంతం పెరుగుతున్నాయని, దాంతో పేదలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఎం నాయకులు వాంకుడోతు వీరన్న, రవీందర్, లింగమూర్తి, రాజు, అనిత పాల్గొన్నారు.

'పెద్దమ్మగడ్డను విస్మరించిన చీఫ్‌విప్'



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రాకేష్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా: పేదలు, దళితులు నివసించే 4వ డివిజన్‌లోని పెద్దమ్మగడ్డ ప్రాంతాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ విస్మరించారని బీజేపీ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్తీ బాటలో భాగంగా పెద్దమ్మగడ్డలో ఆదివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వినయ్‌భాస్కర్.. పెద్దమ్మ గడ్డ ప్రజలను కేవలం ఎన్నికల కోసం మాత్రమే వినియోగించుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మొదటగా పెద్దమ్మగడ్డను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవయ్య, అశోక్, మహేందర్, వెంకట్, ప్రభువాసు, రాజు, కల్యాణ్, రజినీ, కౌసల్య, శాంతమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులది కీలక పాత్ర

నయీంనగర్: ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో, ప్రజల హక్కులను రక్షించడంలో జర్నలిస్టులు కీలక భూమిక పోషిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో డీజేఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రశ్నించినందుకే ఆరోపణలు

హసన్‌పర్తి: అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ సహకరించడం లేదని ప్రశ్నించినందుకే తనపై బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కార్పొరేటర్ అరుణకుమారి అన్నారు. పలివేల్పులలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్పొరేషన్ నుంచి విడుదలైన రూ.50 లక్షల నిధుల నుంచి పెగడపల్లికి రూ.30 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. డివిజన్‌లో జరిగిన ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి తాను హాజరైనట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పెగడపల్లి ప్రధాన రహదారి గుంతలుగా మారిందని బస్తీబాటలో కూడా వినతి పత్రం ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కరించాలి

కాజీపేట: కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని మెట్టు రామలింగన్న -3 కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అనిల్, బండి యాదగిరి, యామిని, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామంలో ఆదివారం మృతి చెందిన దోమ పద్మ కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ నాయకులు ఉన్నారు.

ఉత్తమ అవార్డుపై హర్షం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ విభాగం అధిపతి ప్రొఫెసర్ మనోహర్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించడంపై చరిత్ర పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి పోతరవేణి, తదితరులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ మనోహర్ గత 22ఏళ్లుగా బోధన, పరిశోధన పరంగా ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. యూనివర్సిటీలో ఆయన చేసిన సేవలకు గుర్తింపు లభించిందని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, సతీష్, శ్రీనివాస్, కుమారస్వామి, డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.


బదిలీల్లో పారదర్శకత పాటించాలి



సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీఆర్టీయూ తెలంగాణ నేతలు

మడికొండ: బదిలీలు, పదోన్నతుల్లో అన్ని వర్గాల ఉపాధ్యాయులకు న్యాయం చేకూరేలా సమతూకం పాటించేలా ప్రభుత్వానికి విన్నవించాలని పీఆర్టీయూ తెలంగాణ నాయకులు కోరారు. ఈమేరకు పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పర్వతి సత్యనారాయణకు సూచించారు. నగరానికి ఆదివారం వచ్చిన సత్యనారాయణను రాష్ట్ర నాయకులు మన్నె చంద్రయ్య, రావులకార్ వెంకటేష్, తాడిచర్ల రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు వికలాంగ ఉపాధ్యాయులకు 40శాతం ఉన్నవారికి బదిలీల్లో అవకాశం కల్పించాలని, 70శాతం పైన వైకల్యం ఉన్న ఉపాధ్యాయులకు బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. అందుకోసం ప్రభుత్వంతో చర్చించి, కాలం చెల్లిన నిబంధనలు పక్కన పెట్టేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

గణపతి మండప నిర్మాణానికి పూజలు



కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల మండప నిర్మాణ పనులను కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గలో 25ఏళ్ల నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, డాక్టర్ గోనె జగదీశ్వర్, ఉత్సవ సమితి కన్వీనర్ మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, ఓంకారమూర్తి, గోరంటల మనోహర్, వేముల నాగరాజు తదితరులు ఉన్నారు.

వైభవంగా బోనాల పండుగ



పరకాల : బోనాలతో నృత్యాలు చేస్తున్న హిజ్రాలు



దామెర : మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

పరకాల: శ్రావణమాసం సందర్భంగా పట్టణంలో బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయంగా భక్తులు(హిజ్రాలు) బోనాలు ఎత్తుకోగా, పోతురాజుల వేషధారణలతో ఊరేగింపు, నృత్యాలతో సందడి చేశారు. బస్టాండ్ కూడలి నుంచి ప్రారంభమైన బోనాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణతో పాటు వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు స్వాగతం పలికారు. అనంతరం పోచమ్మ దేవాలయం చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

దామెర : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోచమ్మబోనాల వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయరీతిన బోనాలు తయారుచేసి, శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య పోచమ్మ ఆలయాలకు భక్తులు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, టెంకాయలు సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్లాపూర్‌లో సర్పంచ్ కేతిపల్లి సరోజన, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ దుబాసి శ్రీలతరాధాకృష్ణ, రెడ్డి సంఘం నాయకులు మన్నెం సాంబరెడ్డి, మన్నెం ఇంద్రారెడ్డి, రమణారెడ్డి, వంచ రవీందర్‌రెడ్డి, మన్నెం రవీందర్ రెడ్డి, గోగుల సమ్మిరెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఊరుగొండలో సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

బీజేపీతోనే సుపరిపాలన సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

దామెర: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమని అవకాశం ఇస్తే నిరూపించి చూపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది ఆర్భాటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. దామెర మండలంగా ఏర్పడి ఏడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో డంపింగ్ యార్డు, శ్మశానవాటిక, ప్రకృతివనాలు, రైతు వేదికలు నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. మండల పార్టీ అధ్యక్షుడు జంగిలి నాగరాజు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఖండించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, నియోజకవర్గ కో-కన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, గంకిడి బుచ్చిరెడ్డి, ఎక్కలదేవి రమేష్, చంద్రకిరణ్, సండెసారి సంతోష్, రమణారెడ్డి, ఐలయ్య, సాంబరాజు, వేల్పుల సుధాకర్(వాజ్‌పేయి), శ్రీకాంత్, దామెరుప్పు నాగరాజు, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

శంఖారావానికి తరలిన పద్మశాలీలు



బహిరంగ సభకు తరలివెళ్తున్న పద్మశాలీ కులస్తులు

కమలాపూర్ : జనాభా దామాషా ప్రకారం పద్మశాలిలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం తలపెట్టిన పద్మశాలి శంఖారావం బహిరంగ సభకు కమలాపూర్ మండలం నుంచి కులస్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పలు వాహనాల ద్వారా ముందుగా హనుమకొండకు తరలివెళ్లి అక్కడి నుంచి సభకు వెళ్లే వారితో కలిశారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం సభకు వెళ్తున్న వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించగా నినాదాలతో హోరెత్తిస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బొప్ప శివశంకర్, ప్రధాన కార్యదర్శి పొరండ్ల రమేష్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, రాష్ట్ర నాయకుడు తాటం రవీందర్, నాయకులు తుమ్మ శోభన్‌బాబు, మెండు రమేష్, దాసి శంకరయ్య, మిట్టపెల్లి ప్రభాకర్, వెల్డి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఎత్తు తగ్గించాలని ధర్నా



ముస్తఫాపూర్‌లో ధర్నా, రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామస్తులు రోడ్డు ఎత్తు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రహదారిపై ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు ఎత్తు పోయడంతో ఇళ్లు లోతున పడిపోతున్నాయని ఆరోపించారు. దీంతో వర్షం కురిసినప్పుడల్లా వరదనీరు ఇళ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పలు ఇబ్బందులకు గురికావల్సి వస్తుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డు ఎత్తు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వెలిబుచ్చారు. వర్షపు నీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుమారు 50 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ



గంగు ఉపేంద్రశర్మను సన్మానిస్తున్న రజక కులస్తులు, తదితరులు

హన్మకొండ చౌరస్తా / రామన్నపేట: రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం భూమి పూజ చేశారు. హనుమకొండ ములుగురోడ్డులోని మత్స్యశాఖ కార్యాలయం వెనుక స్థలంలో నిర్వహించిన భూమి పూజకు తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద, కుల పెద్దలు సాంబరాజు దశరథం, రాచర్ల కనుకయ్య, చీకటి రాజు, వీరస్వామి, రాజు, భిక్షపతి, సురేష్, కుమార్, హరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.